

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 1 | జనవరి | 2026 | పేజీలు : 14




## అధికారులు వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

విద్యార్థులను సొంత పిల్లల చూసుకోవాలి

అధికారులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

రాష్ట్ర షెడ్యూల్ కులాలు, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ సాధికారిక శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం

8 లో




## కొంగొత్త ఆశలు

ఉత్సాహంగా కొత్త సంవత్సరం వేడుకలు

సంబరంగా స్వాగతించిన యువత

కిటకిటలాడిన మద్యం దుకాణాలు, బేకరీలు

8 లో

### పర్యాటకులకు భూతల స్వర్గధామంగా

## ములుగు జిల్లా ప్రకృతి అందాలు

భక్తి - ఆనందం - ఆహ్లాదం తో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు

పర్యాటకులకు సాదర ఆహ్వానం పలుకుతున్నాం

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

2 లో



### పనిచేయని యూరియా యాప్... ఎముకలు కొరికే చలిలో

## మళ్లీ క్యూ లైన్ లోనే రైతులు

450 బస్తాలకు 1000 మంది క్యూ లైన్ లో



2 లో









## నేటి నుండి గీసుగొండ జాతర

భక్తుల కొంగుబంగారం లక్ష్మీ నరసింహుడు

వారం రోజులపాటు జరగనున్న బ్రహ్మోత్సవాలు

నేడు కళ్యాణం... 3న జాతర

దాతల సాయంతో గుట్టపై పలు అభివృద్ధి పనులు

చారిత్రాత్మక సందర్శనీయ క్షేత్రం గీసుగొండ గుట్ట...




4 లో

# పర్యాటకులకు భూతల స్వర్గధామంగా ములుగు జిల్లా ప్రకృతి అందాలు



తాడ్వాయి డిసెంబర్ 31మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా పర్యాటకులకు భూతల స్వర్గధామంగా ఉందని, సహజ సిద్ధ ప్రకృతి అందాలు, భక్తి – ఆనందం – ఆహ్లాదం తో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు నెలవై ఉన్నాయని, ములుగు జిల్లా పర్యాటక అందాలను చూడటానికి వచ్చే పర్యాటకులకు సాదర ఆహ్వానం పలుకుతున్నాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో ఎకో టూరిజం ఏటూరు నాగారం వైల్ లైఫ్ లోని తాడ్వాయి వైల్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ ,తాడ్వాయి హాట్స్,రెండు సఫారీ వాహనాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డి.ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తాడ్వాయి హాట్స్ ఆవరణలో ఉన్నటువంటి వివిధ జాతులకు చెందిన వృక్షాల గూర్చి, అరుదైన జాతుల వృక్షాల గురించి వాటి ప్రయోజనాల గురించి పూర్తి వివరాలను మంత్రి సీతక్క కు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ వివరించారు.అనంతరం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి సధీర్ రామ్ నాథ్ కేకన్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ



కళ్యాణి లతో కలిసి సఫారీ వాహనంలో తాడ్వాయి వైల్ లైఫ్ రేంజ్ సుమారు 7 కిలోమీటర్ల మేర పర్యటించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో ఎకో టూరిజం ఏటూరు నాగారం వైల్ లైఫ్ లోని తాడ్వాయి వైల్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ లోని తాడ్వాయి హాట్స్ ను ఆధునీకరణంగా సుందరీకరించి ప్రకృతి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. తాడ్వాయి వైల్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ పరిధిలోని తాడ్వాయి మండల కేంద్రంలో జాతీయ రహదారికి పక్కన 6 హాట్స్ ను, 18 కిలోమీటర్లు మేర సఫారీ చేయడానికి 2 సఫారీ వాహనాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ములుగు జిల్లా పేరు చెప్పగానే ఎంతోమంది పర్యాటకులకు ఆనందాన్ని ఆహ్లాదాన్ని భక్తితో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు గుర్తుకు వస్తాయని అన్నారు.పర్యాటకులు భక్తులు ములుగు ప్రాంతానికి రావడంతోనే ఆది దేవత



ఘట్టమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రపంచ పర్యాటకులను సైతం ఆకట్టుకుంటుందని, రామప్ప సరస్సు మధ్యగల ద్వీపకల్పం లో నూతనంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని త్వరలోనే పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని స్పష్టం చేశారు.ప్రకృతి సహజ సిద్ధంగా కొండల మధ్య కాకతీయులు నిర్మించిన లక్నవరం సరస్సు ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకుంటుందని, వచ్చే పర్యాటకులకు మరింత సౌకర్యాలు కల్పించే విధంగా సరస్సు మధ్యలో కాటేజీలను నిర్మించడం జరిగిందని, ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర , తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను కూడా ప్రజా ప్రభుత్వం 251 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే జాతరకు భక్తులు విచ్చేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. పసర తాడ్వాయి జాతీయ రహదారి నుంచి మూడు కిలోమీటర్ల దట్టమైన అటవీ ప్రాంతంలో ఇసుక తిన్నెలు కలిగిన బ్లాక్ బెర్రీ ఐలాండ్ ను మరల పునః ప్రారంభించడం జరిగిందని ఇక్కడికి వచ్చే పర్యాటకులకు నైట్ క్యాంప్ విడదీ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఆయుర్వేద మూలికలు కలిగిన ప్రాంతంగా పేరు పొందిందని,



తెలంగాణ నయాగరా బొగత వాటర్ ఫాల్స్ చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. ములుగు జిల్లా పర్యాటక ప్రదేశాలను వీక్షించడానికి వచ్చే పర్యాటకులకు భక్తులకు ప్రకృతి సహజసిద్ధమైన పర్యాటక ప్రదేశాలు స్వచ్ఛమైన గాలి లభ్యం అవుతుందని, చాలామంది సెలవు దినాలలో సుదూర ప్రాంతాలలో ఉన్నటువంటి పర్యాటక ప్రదేశాలను చూడటానికి వెళుతుంటారని హైదరాబాద్ కేంద్రానికి సుమారు 250 కిలోమీటర్లు, హనుమకొండ కేంద్రానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ములుగు జిల్లాలోని పర్యటక ప్రాంతాలను చూడటానికి విచ్చేయాలని కోరారు. వారందరికీ సాదర ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం వైల్ లైఫ్ మేనేజ్మెంట్ ఎఫ్డిఓ రమేష్, ఇన్చార్జి రేంజర్ నరేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మజి పి ఎ సిఎస్ చైర్మన్ సాంబయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముదురు కోళ్ల తిరుపతి, మంకిడి ప్రశాంత్ శ్రీలత, లింగాల సర్పంచ్ రవీందర్, నూతన ఎస్ఐ జగదీష్,బంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పనిచేయని యూరియా యాప్... ఎముకలు కొరికే చలిలో

# మళ్లీ క్యూ లైన్ లోనే రైతులు

### 450 బస్తాలకు 1000 మంది క్యూ లైన్ లో

### సగం మందికి అందకపోవడంతో వెనుదిరిగిన రైతులు

చెన్నారావుపేట డిసెంబర్ 31 మెజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండల కేంద్రంతో పాటు ఉప్పర పల్లి గ్రామాలలో యూరి యా యాప్ పనిచేయక పోవడంతో రైతులకు మళ్ళీ వ్యవసాయ అధికారుల ద్వారా టోకెన్లు అందించే కార్యక్రమాన్ని నిర్వహిం చారు దీంతో. బుధవారం ఉదయం టోకెన్స్ ఇస్థారని



తెలియడంతో మంగళవారం రాత్రి నుండి రైతులు ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ఇంట్లో ఎవరు ఉంటె వారు యూరియా కోసం లైన్లో నిలబడ్డారు. చెన్నారావుపేట మండల



కేంద్రంలోని వ్యవసాయ సహకార సంగం గోదాంలో 450 బస్తాలు ఉండగా క్యూ లైన్ లో మాత్రం రైతులు 1000 మంది ఉండడంతో భారీగా తొక్కిస్తాలాట జరిగింది.కాసేపు గందరగోళంగా ఉండడంతో అధికారులు బస్తాలు ఇవ్వలేమని చేతులెత్తేశారు. అనంతరం యూరియా బస్తాల గోదాం కాడికి ఎస్సై రాజేష్ రెడ్డి చేరుకొని క్యూలైన్ సరిచేసి కానిస్టేబుల్ చేత లైన్లో ఉన్న వారికి ఒక్కొక్క బస్తా వచ్చే విధంగా పంచారు.. అయితే యూరియా బస్తాలకు మించి రైతుల ఉండడంతో చాలామందికి బస్తాలు దొరకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు.

# ఉపాధ్యాయుల సేవకు పరమార్ధం ఎస్టియు

**రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**



ములుగు, డిసెంబర్ 31, (మేజర్ న్యూస్ సూర్య ): తెలంగాణ రాష్ట్రంలో వివిధ యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నిస్వార్ధంగా సేవ చేస్తూ, అన్ని ఉపాధ్యాయ సంఘాలకు మాతృ సంఘంగా ఉంటూ ప్రభుత్వం తో సమన్వయం చేసుకుంటున్న ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ మాత్రమే అని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు డాక్టర్ దాసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంత్రి గారి క్యాంపు కార్యాలయంలో ఎస్టియు రాష్ట్ర సంఘం రూపొందించిన డైరీ మరియు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 79 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తూ, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ, నిస్వార్ధంగా సేవ చేస్తున్న సంఘం ఎస్టీయూ అని, మిగతా ఉపాధ్యాయ సంఘాలకు మాతృ సంఘం ఎస్టీయూ మాత్రమే అని తెలిపారు. ములుగు జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ తలలో నాలుకలాగా పనిచేస్తున్న సంఘం ఎస్టియు అని ఆమె పేర్కొన్నారు. అన్ని సంఘాల కంటే ముందు డైరీ మరియు క్యాలెండర్లను రూపొందించి ఆవిష్కరిస్తున్న ఖిళ్ఫీ ఉపాధ్యాయ సంఘాన్ని ఆమె అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి గారితో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, మంచర్ల టవి వీరభద్రం, ఆర్థిక కార్యదర్శి పోరిక శంకర్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ సోలం కృష్ణయ్య, ములుగు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ హమీద్, డేగలశంకర్, తాడ్వాయి మండల అధ్యక్ష, కార్యదర్శులు కందిక రాజు, రస్ పుత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం:**

బుధవారం ఎస్టియు డైరీ ని ఆవిష్కరించిన సందర్భంగా ములుగు జిల్లా ఎస్టియు ఉపాధ్యాయ సంఘం బృందం మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల కామన్ జాయినింగ్ తేదీ గురించి మంత్రి గారికి ప్రాతినిధ్యం చేయగా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల కామన్ జాయినింగ్ తేదీ ని నిర్ణయించి ఉపాధ్యాయులందరికీ ఒకే తేదీ వచ్చేలాగా అమలు చేసేలా చూస్తానని ఆమె తెలిపారు. అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరు గురించి, 010 పద్దు కింద వేతనాలు ఇప్పించడం గురించి మంత్రి గారు సానుకూలంగా స్పందించినట్లు ఖిళ్ఫీ ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, మంచర్ల టవి వీరభద్రం, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ తెలిపారు.



## ఎలక్ట్రిసిటీ ఎస్ఈ గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ సంపత్ రెడ్డి కి సన్మానంతో శుభాకాంక్షలు తెలిపిన

**విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు**

**జిల్లా దీగోజు.నరసింహ చారి**

**కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబాచారీ**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 31 మేజర్ న్యూస్ ): జనగామ జిల్లా కేంద్రంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎస్ ఇ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ సంపత్ రెడ్డి కి మరియు వారితోపాటు డి ఈ జి గణేష్ కు జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దీగోజు.నరసింహ చారి, కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబాచారీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు అదేవిధంగా మా యొక్క విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ కొరకు ప్రభుత్వం ఇచ్చినటువంటి ఫోర్త్ కేటగిరి కరెంటును జిల్లాలోని మా యొక్క కార్పెంటర్ షాపులకు ఇచ్చే క్రమంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు దానికి సానుకూలంగా స్పందించారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ కుమార్, సుత్తోజు వీరాచారి కాసోజు సంతోష్ ముమ్మాడి గణేష్ బత్తోజు వీరాచారి మందోజు నరసింహ చారి మొదలగువారు పాల్గొన్నారు

# యాప్ తో తేలికగా యూరియా కొనుగోలు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 31 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో రైతులకు యూరియా ఎరువు సరఫర పారదర్శకంగా, వేగవంతంగా పంపిణి అవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనగామ మండలంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో అమలులో ఉన్న ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా పంపిణీ విధానంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రైతులు యాప్ ద్వారా పొందిన యూరియా బుకింగ్ ఐడీలను ధృవీకరించి, బుకింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, యాప్ ద్వారా యూరియా బుకింగ్ ప్రక్రియ పైన రైతుల అభిప్రాయలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా డీలర్ లాగిన్లో జరిగే యూరియా అమ్మకాల నిర్ధారణ ప్రక్రియను కూడా కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా డీలర్ లాగిన్లో అమ్మకాల నిర్ధారణ ప్రక్రియను నిర్వహించి, యాప్ ద్వారా యూరియా పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని స్పష్టం చేశారు.యూరియా బుకింగ్ చేయని రైతులు నేరుగా విక్రయ కేంద్రాలకు వచ్చిన సందర్భాల్లో వారికి ఇబ్బందులు కలగకుండా, ప్రతి యూరియా లభ్యత ఉన్న కేంద్రంలో వాలంటీర్లను నియమించి, అక్కడికక్కడే ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా బుకింగ్ చేయించే విధంగా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లాలో యూరియా పంపిణీ మరింత వేగవంతంగా సాగేందుకు, రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అదనపు విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులకు వేగంగా యూరియా అందేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ ఆదేశించారు. దీనివల్ల రైతులకు వేచి చూసే సమయం తగ్గి, సరఫరా మరింత సజావుగా కొనసాగుతుందని తెలిపారు. బుకింగ్ ఐడి గడువు ముగిసిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బుకింగ్ ఐడి గడువు ముగిసిన తర్వాత 24 గంటల హోల్డింగ్ పీరియడ్ అనంతరం రైతులు తిరిగి యూరియాను బుక్ చేసుకునే అవకాశం ఉందని, రైతులు తమ కోటా కోల్పోయారని భావించాల్సిన అవసరం లేదన్నారు. రైతుల సౌకర్యార్థం జిల్లాలోని ప్రధాన యూరియా విక్రయ కేంద్రాల వద్ద షామియానాలు ఏర్పాటు చేయడం, తాగునీటి సదుపాయాలు



కల్పించడం వంటి ఏర్పాట్లు ఇప్పటికే చేపట్టినట్లు తెలిపారు.ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగం గ్రామీణ రైతులకు సులభంగా అర్థమయ్యేలా 5 నుండి 6 సరళమైన దశలుగా యూరియా బుకింగ్ విధానాన్ని ప్రతి విక్రయ కేంద్రంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జనగాం మండలంలోని కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, అక్కడ యూరియా కొనుగోలు చేసిన రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్ ప్రక్రియ సులభంగా ఉందని, పారదర్శకత పెరిగిందని రైతులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి ఎరువుల విక్రయ కేంద్రంలో సరిపడా యూరియా నిల్వలు ముందుగానే ఉంచి, రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉదయం 6 గంటల నుంచే అన్ని విక్రయ కేంద్రాలు తెరిచి ఉంచే విధంగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.రైతుల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ యూరియా సరఫరాలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని, సహాయ సంచాలకులు అపర్ణ , వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# నేటి నుండి గీసుగొండ జాతర

భక్తుల కొంగుబంగారం లక్ష్మీ నరసింహుడు

వారం రోజులపాటు జరగనున్న బ్రహ్మోత్సవాలు

నేడు కళ్యాణం... 3న జాతర

దాతల సాయంతో గుట్టపై పలు అభివృద్ధి పనులు

చారిత్రాత్మక సందర్శనీయ క్షేత్రం గీసుగొండ గుట్ట...

గీసుగొండ డిసెంబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య)సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గీసుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ముస్తాబైంది.కోరిన కోరికలు నెరవేర్చే కొంగు బంగారంగా భక్తుల ఇలవేల్పుగా గీసుకొండ శ్రీ లక్ష్మీనరసిం హ స్వామికి పేరు ఉంది.నేటి నుండి వారం రోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి.



## గుట్ట ఆలయ చరిత్ర

కాకతీయుల వంశానికి చెందిన రాజుల కాలంలో వాగేశ్వర స్వామి అనే ఒక సాంస్కృత పండితుడు ఆస్థాన విద్వాంసుడుగా ఉండే





వాడని,గీసుకొండ మండలంలో కొంత ప్రాంతాన్ని రాజులు అతనికి ఇనాముగా ఇచ్చినట్లు శిలాశాసనంలో బయట పడినట్లు చరిత్ర లో ఉంది.అతడు నరసింహస్వామి భక్తుడని,ఒకరోజు స్వామి అతను భక్తికి మెచ్చి అతని సేవలు అందుకోవడానికి జనవరి మాసంలో పుష్య శుద్ధ పౌర్ణమి నాడు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గుట్టపై బండ రాళ్ల మధ్యలో వెలిశాడని ఓ భక్తుడుకి స్వామి కలలో వచ్చిచెప్పినట్లు ప్రచారంలో ఉంది.అప్పటి నుండి ఆ భక్తుడు స్వామి వారి గుట్టపై దేవాలయం నిర్మించి పూజలు చేసినట్టు చెప్పబడుతుంది.తదనంతరం వేదాంత వంశీయులను ఈ దేవాలయానికి అర్చకులుగా నియమించారని వ్యవస్థాపక అర్చకులు వేదాంతం వెంకట నరసింహాచార్యులు,వేదాంతం మురళీకృష్ణ చార్యులు తెలిపారు.కోరిన కోరికలు తీర్చే భక్తులకు బంగారం ఆయన గీసుగొండ శ్రీ లక్ష్మీనరసిం హస్వామి జాతర నేటి నుంచి 7వ తేదీ వరకు వైభవంగా జరగనున్నట్లు వారు తెలిపారు.జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కలు చెల్లిస్తుంటారని పేర్కొన్నారు.

## నేటి నుండి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

జాతర మొదటి రోజు రాత్రి గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయం నుం చి గుట్టపైకి ఉత్సామూర్తుల తరలింపుతో గుట్టపై కళ్యాణోత్సవం ఉంటుందని ,2న హోమ బలిహరణం,3న రాత్రి బండ్లు తిరుగుట మొక్కలు చెల్లింపు,4న జాతర కేశఖండనాలు ,పుష్పయాగం ఉంటుందని తెలిపారు.7న గుట్టపై నుండి గ్రామంలోని ఆలయానికి ఉత్సవమూర్తుల తరలింపుతో జాతర ముగుస్తుం దని ఆలయ అర్చకులు వెంకట మురళి కృష్ణచార్యులు తెలిపారు.గుట్ట పైన బండ రాళ్ల మధ్య చిన్న కోనేరు ఉండటం స్వామివారి మహిమగా భక్తులు విశ్వసిస్తారని,ఏడాది పాటు స్వచ్ఛమైన నీరు కోనేరులో ఉండటం ఇక్కడ ప్రత్యేకతని అన్నారు.గుట్ట వెనుక భాగంలో మరో చిన్న నీటిగుండం ఉందని గుట్ట ఆవరణ మొత్తం నాలుగు నీటి గుండాలు ఉన్నాయని ఎప్పటికీ వాటిలో నీరు ఉంటుందని తెలిపారు.

## గుట్ట దగ్గర ప్రాచీన సంపద..చారిత్రాత్మక ఆనవాళ్లు

వరంగల్ జిల్లా గీసుగొండ మండల కేంద్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్ట చుట్టూ ప్రదేశంలో సుమారు 8వేల ఏళ్ల క్రితం నాటి క్రీస్తు శకం 14 శతాబ్దం వరకు వివిధ కాలాలకు చెందిన అపూర్వమైన ప్రాచీన సంస్కృతికి సంబంధించిన ఎన్నో రకాల అవశేషాలు,ఆనవాళ్లు వెలుగులోకి వచ్చాయి. శిలా సంబంధమైన ప నిముట్లు టెర్రకోట, మట్టి బొమ్మ ఆకారాలు ,బుద్ధుడి ప్రతిమ ,పూస లు, రాతి ఆయుధాలు ఎన్నో బయటపడ్డాయి. గతంలో ఇక్కడ ప్రాచీన నాగరికత ఉందని





ప్రముఖ శాస్త్రవేత్త ముత్తినేని రాధాకృష్ణ తెలిపారు.పురావస్తు శాఖ అధికారులు నామాత్రంగా వచ్చి పరిశీలించారని,గుట్ట చుట్టు ప్రాంతంలో పూర్తిస్థాయిలో పరిశోధన జరిగపితే మరిన్ని చారిత్రక అవశేషాలు సమాచారం బయటపడే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు.

భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం

## ఆలయ చైర్మన్ - ఏనుగుల సాంబారెడ్డి



జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాలయ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి తెలిపారు.ఇప్పటికే గుట్టపై భాగంలో దాతల సాయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.నూతనంగా గర్భగుడికి ఎదురుగా దర్వాజా ఏర్పాటు,గుట్టపై భాగంలో భక్తుల సౌకర్యార్థం కూర్చోవడానికి బెంచీలు, ఆలయంలో నూతనంగా కిటికీలు,డోర్ లు ఏర్పాటు చేశాం.త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈనెల 7వరకు జాతర వైభవంగా నిర్వహిస్తామని,భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## జాతరకు ఇలా వెళ్లొచ్చు...



వరంగల్ నగరానికి కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంటుంది.ఈ ఆలయానికి గొర్రెకుంట, పోతురాజుపల్లి మీదుగా చేరుకోవచ్చు వరంగల్ నర్సంపేట రోడ్డు వద్ద ఉన్న కోటగండి సాయిబాబా ఆలయం నుంచి, ఏనుమాముల మార్కెట్ నుంచి,మొగిలిచర్ల మీదుగా,అక్కంపేట, బాలయ్య పల్లి మీదుగా అలాగే గీసుకొండ మండల కేంద్రం నుంచి జాతరకు చేరుకోవచ్చు.

# విద్యారంగంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి



విద్యార్థినిలు ధైర్యంగా ఉండాలి

వసతి గృహాల రక్షణకు షీ టీమ్స్ ను ఏర్పాటు చేయాలి

నిరంతర పర్యవేక్షణ ఉండాలి

రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జిల్లా కేంద్రంలోని సంక్షేమ హాస్టల్ ఆకస్మికతనిఖీ

విద్యార్థినిలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి





భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 31 మేజర్ న్యూస్:విద్యారంగంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారనివిద్యార్థినిలు ధైర్యంగా ఉండాలని వసతి గృహాల రక్షణకు షీ టీమ్స్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని బుధవారం రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో ముఖాముఖి గా మాట్లాడారు. విద్యార్థులు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సంరక్షణ చర్యలు తీసుకుంటుందని సూచించారు. ఇటీవల జరిగిన ఘటనకు సంబంధించి మంత్రి ఆరా తీశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇకపై ఇలాంటి ఘటనలు ఎట్టి పరిస్థితిలో చోటు చేసుకోవద్దని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే చెప్పాలని ఆయన ప్రత్యేకంగా కొంతమంది విద్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు పలు అంశాలను స్నేహ పూర్వకంగా మంత్రికి తెలిపారు. వసతిగృహంలో ప్రత్యేకంగా విద్యార్థుల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీకి సూచించారు. అలాగే బయటి వ్యక్తులు ఎవరు లోపలికి ప్రవేశించకుండా బందోబస్తుని పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు విద్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధనకు వ పకడ్బంది పర్యవేక్షణ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వసతి గృహంలో వంట సిబ్బంది సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల భద్రత విద్య నాణ్యమైన ఆహారం ఆరోగ్యం.అకౌంటబిలిటీ ఈ ఐదు అంశాలు పై అధికారులు దృష్టి సారించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,మంత్రి ఓఎస్డి వై జె విజయ్ కుమార్, పిఆర్ఓ అమృత్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రధాన ఆస్పత్రిలో త్వరలోఎమ్మారై యంత్రం ఏర్పాటు

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 31 మేజర్ న్యూస్: ప్రజల సౌకర్యార్థం జిల్లాప్రధాన ఆస్పత్రిలో త్వరలో ఎమ్మారై యంత్రం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు సి ఎస్ ఆర్ నిధుల నుండి ఎమ్మారై మిషన్ కొనుగోలుకు చెక్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, హబ్యాంకు రీజినల్ హెడ్ వెంకటేష్ చల్వార్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బ్యాంకు చెక్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి






వైద్య సేవలకు వచ్చే రోగుల సౌకర్యార్థం ఎమ్మారై మిషన్ ను అతి త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఎమ్మారై సేవలకు ఎంజీఎం ఆస్పత్రి కి లేదా ఏదైనా ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అలాంటి అవసరం లేకుండా భూపాలపల్లి జిల్లా కేంద్రానికే కాకుండా భూపాలపల్లి జిల్లా సరిహద్దునున్న ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర ప్రజలకు సైతం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఎమ్మారై మిషన్ ఏర్పాటు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ను కోరగా సి ఎస్ ఆర్ ద్వారా అందించడం సంతోషకరమైన విషయమన్నారు. ఎమ్మారై మిషన్ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్కిల్ హెడ్ కర్ణాకర్ రెడ్డి, బ్రాంచ్ హెడ్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచులను సన్మానించిన రాష్ట్ర మంత్రి సీతక్క

తాడ్వాయి డిసెంబర్ 31మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన తాడ్వాయి మండలం లోని బంధాల గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ మంకిడి శ్రీలత – ప్రశాంత్ ,లింగాల గ్రామ సర్పంచ్ మొగుళ్లపల్లి రవీందర్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులు ను శాలువాతో సత్కరించి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,జిల్లా సీనియర్ నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ,తాడ్వాయి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి , మండల యువజన నాయకులు మర్రి నరేష్ ,జిల్లా నాయకులు , యువజన కాంగ్రెస్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.



# గట్టమ్మ ఆలయం వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి



## నూతన పార్కింగ్తో భక్తులకు మరింత సౌకర్యం: మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి, డిసెంబర్31,మేజర్ న్యూస్ సూర్య :జిల్లా కేంద్ర సమీపం లోని గట్టమ్మ గుట్ట వద్ద నిర్మిస్తున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబి) పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా–శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశించారు. బుధవారం గట్టమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఆర్టీసీ బస్సులు–ప్రైవేట్ వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్, డీఎఫ్వో రాహుల్ కిషన్ జాదవ్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ–జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే భక్తులు, పర్యాటకులు ముందుగా గట్టమ్మ తల్లిని దర్శించుకుని ముందుకు సాగుతారని పేర్కొన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఆలయం వద్ద భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు వేగంగా పూర్తిచేయాలని, పార్కింగ్ నుంచి ఆలయ మార్గం వరకు ట్రాఫిక్ నియంత్రణతో వాహనాల సాఫీగా రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పార్కింగ్ ప్రాంతంలో స్పష్టమైన రేడియం స్టిక్కర్లు, దిశానిర్దేశక సైన్బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా



కనిపించేలా సూచికలు అమర్చాలని తెలిపారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, నూతన పార్కింగ్ ఏర్పాట్లతో భక్తులు సురక్షితంగా, సౌకర్యంగా ఆలయాన్ని సందర్శించే అవకాశం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఆర్అండ్బి శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరను వైభవోపేతంగా నిర్వహించాలి

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




ములుగు ప్రతినిధి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ సూర్య :ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన శ్రీ సమ్మక్క–సారలమ్మ మేడారం మహాజాతరను వైభవోపేతంగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆయన ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావుతో కలిసి, మేడారం మహాజాతరకు సంబంధించి 21 లైన్ శాఖల జోనల్, నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మేడారం జాతరలో గద్దెల పునరుద్ధరణతో పాటు శాశ్వత అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.251 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టిందని తెలిపారు. గిరిజనుల ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటేలా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించాలని సూచించారు. గత జాతరతో పోలిస్తే ఈసారి భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున, వనదేవతల దర్శనం భక్తులకు సౌకర్యంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా జాతర సమయంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఆలయ పరిసరాలు, జనసందోహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వ్యర్థాల తొలగింపును నిరంతరం చేపట్టాలని, భక్తులకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రేపటి నుంచి నోడల్ అధికారులు మేడారంలోని జోన్లు, సెక్టార్లలో ఫీల్ విజిట్లు నిర్వహించి నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జోనల్, నోడల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వే బ్రిడ్జి కొలతలతో ఖచ్చితత్వం మెరుగుపడుతుంది

### భూపాలపల్లి సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

### ఓపెన్ కాస్ట్- 3 నూతన వే బ్రిడ్జ్ ప్రారంభించిన జీఎం



గణపురం రూరల్ డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య:వే బ్రిడ్జి కొలతలతో ఖచ్చితత్వం మెరుగుపడుతుందని భూపాలపల్లి సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు . బుధవారం మండల కేంద్రంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ త్రీలో నూతనంగా నిర్మించిన వే బ్రిడ్జ్ సింగరేణి అధికారులతో కలిసి జీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా నిర్మించిన వే బ్రిడ్జి ప్రారంభంతో బొగ్గు రవాణా, కొలతల ఖచ్చితత్వం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. దీంతో ఉత్పత్తి ప్రక్రియ వేగవంతం కావడంతో పాటు పారదర్శకత కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 31 మేజర్ న్యూస్): జనగామ పట్టణంలో ప్రముఖ లక్ష్మి శ్రీనివాస ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపు యాజమాన్యం శ్రీ వేమునూరి రాజేంద్రప్రసాద్ తమ కస్టమర్ల మరియు కార్పెంటర్ మిత్రుల ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది దీనితోపాటు జనగామ పట్టణంలో నూతన గృహ నిర్మాణాలకు ప్లైవుడ్ మరియు హార్డ్వేర్ సామాన్లు హోల్సేల్ అండ్ రిటైల్ ధరలకు నాణ్యమైన మెటీరియల్ అందిస్తానని తెలపడం జరిగింది కావున జనగామ జిల్లాలోని అన్ని మండలాల కార్పెంటర్ మిత్రులు మరియు నూతన గృహ నిర్మాణ యజమానులు తమ దగ్గర వస్తువులను కొనుగోలు చేయవలసిందిగా కోరుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దీగోజు. నరసింహ చారి, దీగోజు సాంబాచారి, బత్తోజు సిద్ది రాములు, చెల్లోజు నవీన్ కుమార్, కాసోజు సంతోష్, సుత్తోజు వీరాచారి, ముమ్మాడి గణేష్, సిద్దోజు రమేష్, బత్తోజు వీరచారి, మాజోజు సత్యనారాయణ, పడకంటి శ్రీరాములు, మందోజు నరసింహ చారి మొదలగు వారు పాల్గొన్నారు.

# అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్

## యూరియా పంపిణీ కి నిమగ్నమైన జిల్లా యంత్రాంగం

### పోలీస్,వ్యవసాయ, రెవెన్యూ, అధికారుల సమన్వయం తో చర్యలు



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, డిసెంబర్ 31,మేజర్ న్యూస్ (సూర్య):గత రెండు రోజులుగా యూరియా పంపిణీ కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం నిమగ్నమైయ్యారు.ప్రత్యేక అధికారులు, పోలీస్ వ్యవసాయ సహకార రెవెన్యూ తదితర శాఖల సమన్వయంతో విజయవంతం గా ప్రక్రియ కొనసాగుతుంది. జిల్లాలో ఎలాంటి యూరియా కొరత లేకుండా సరఫరాకు చర్యలు తీసుకున్న యంత్రాంగం. ముందుగానే యూరియా సమాచారం సోషల్ మీడియా ద్వారా తెలియపరచి ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.అనిల్ కుమార్ ల ప్రత్యేక పర్యవేక్షణ లో అధికారులకు దిశా నిర్దేశం చేశారు.బయ్యారం మండల కేంద్రం కొత్తపేటలోని ప్రాథమిక సహకార సంఘం, దంతాలపల్లి మండలం





కేంద్రంలోని... ప్రాథమిక సహకార సంఘం కొనుగోలు కేంద్రం,కేసముద్రం మండల కేంద్రం సహకార సంఘం, మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామంలో ప్రాథమిక సహకార సొసైటీ,సిరోలు మండలం కాంపల్లి సొసైటీ, కొత్తూరు సెల్ పాయింట్, నెల్లికుదురు మండల కేంద్రం, నర్సింహులపేట గూడూరు మండలం లో ఎప్పటికప్పుడు యూరియా పంపిణీ ప్రక్రియను, స్టాక్ వివరాలను మండల ప్రత్యేక అధికారులు పరిశీలించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా చూస్తున్నారు.ఈ సందర్భంగా ప్రతి మండలంలో ప్రత్యేక అధికారులు యూరియా నిల్వలపై రైతులు ఎటువంటి అపోహలు నమ్మవద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా ఏర్పాటు చేసి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత యాసంగి (రబీ) సీజన్ సాగుకు అవసరమైన పూర్తి స్థాయి యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. మండల వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సాఫీగా ఎరువుల పంపిణీ జరిగేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అన్ని సహకార సంఘాలు మరియు ఇతర కేంద్రాలలో సరిపడా యూరియా మరియు ఎరువులు అందుబాటులో



ఉంచామని, ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పంపిణీలో పారదర్శకత కోసం ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ 'ను అందుబాటులోకి తెచ్చిందని, రైతులు మరియు డీలర్లు ప్లే స్టోర్ నుండి దీనిని డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. రైతులకు యాప్ వినియోగం లో సహకరించేందుకు పంపిణీ కేంద్రాల వద్ద వ్యవసాయ, సహకార శాఖల సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రతి కేంద్రంలో యాప్ క్యూ.ఆర్ (ఖఖ) కోడ్ను ప్రదర్శిస్తారని తెలిపారు.ఈ పరిశీలనలో సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులతో అధికారులు, సంబంధిత సిబ్బంది, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన సర్పంచ్ తిరుపతమ్మ

### కుక్కల,కోతుల నివారణకు సహకరించాలని వినతి



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్),డిసెంబర్ 31,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామ సర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్పంచ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ను సర్పంచ్ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామంలో కుక్కలు, కోతుల నివారణకు సహకరించాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. కుక్కలకు సంబంధించి కుటుంబ నియంత్రణ కోసం జనగామ మున్సిపల్ పరిధిలోని ఏబీసీ సెంటర్ తరలించే విధంగా మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు. ఇందుకు సంబంధించి గ్రామంలోని కుక్కలను పట్టుకునేందుకు మున్సిపల్ నుంచి ప్రత్యేక సిబ్బందిని పంపిస్తామని చెప్పారని తెలిపారు.



## డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పరామర్శ

పరకాల, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణానికి చెందిన పంచగిరి లక్ష్మి ఇటివల మృతి చెందింది. విషయం తెలిసిన వెంటనే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పంచగిరి లక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారితో పాటు బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, బాసాని సోమరాజు, పంచగిరి శ్రీనివాస్, కోడెల లింగమూర్తి మెంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ డిసి గా అదనపు బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో డిఎస్.వెంకన్న



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 31,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డియస్.వెంకన్న భూసేకరణ విభాగము -2 జనగామ జిల్లా ప్రత్యేక భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్ డి సి) గా బుధవారం పూర్తి అదనపు భాద్యతలు చేపట్టారు. ఈసందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆర్డీవో వెంకన్నకు పూలబొకే అందజేసి శాలువాతొ సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సి హెచ్.జగన్, నాయబ్ తహసీల్దారు పి.శ్రీకాంత్, సీనియర్ సహాయకులు వి.అర్జున్, సిహెచ్.విష్ణు వర్ధన్ రావు, .బి.రాజశేఖర్, జె.సంపత్ కుమార్,,సర్వేయర్ జి.రాములు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# అధికారులు వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలి**
**అధికారులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు**
**ప్రతి హాస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక పర్యవేక్షణ అధికారిని నియమించాలి**
**విద్యార్థులతో మమేకమై సమస్యలు తెలుసుకోవాలి**
**విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలి**
**రాష్ట్ర షెడ్యూల్ కులాలు, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ సాధికారిక శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం**

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 31 మేజర్ న్యూస్: అధికారులు వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని వసతి గృహాల్లో విద్యార్థులను తమ పిల్లల్లాగా చూసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర షెడ్యూల్ కులాలు, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ సాధికారిక శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, పోలీస్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, ఆర్సీఓలు, జిల్లా కో ఆర్డినేటర్లు, ఎస్సి కార్పోరేషన్ ఈడీలతో వసతి గృహాల నిర్వహణ, సౌకర్యాలు, విద్యార్థులకు వైద్య పరీక్షలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులను తమ పిల్లల్లాగా చూసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యం జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. వసతి గృహాల విద్యార్థుల భద్రత, విద్య, భోజనం, వైద్య సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందన్నారు. జిల్లాల వారీగా విద్యార్థుల సంఖ్య, ఉత్తీర్ణత శాతం, అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాల కోసం స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించాలని, విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపట్టాలని ఆదేశించారు. అనుమతి లేకుండా విద్యార్థులను బయటకు పంపకూడదని, వసతి గృహాల్లోకి బయటి వ్యక్తులు రానీయకూడదని స్పష్టం చేశారు.వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి గ్రీన్ ఛానల్ ఏర్పాటు ద్వారా ప్రతినెల వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి హాస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక పర్యవేక్షణ అధికారిని నియమించి విద్యార్థులతో మమేకమై డైట్, మెనూ, సంరక్షణ పాటించేలా చూడాలని సూచించారు. ప్రతి హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని, షీ-టీమ్ ద్వారా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి స్పష్టం చేశారు.శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వసతి గృహాల అభివృద్ధికి ఎస్ డి ఎఫ్ నుంచి రూ.6 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలపై శాఖల అధికారులు నివేదికలు అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని, ఏజెన్సీ ద్వారా సెక్యూరిటీ సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు. కాస్మెటిక్, డైట్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం



పెంచిందని, విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తప్పులు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొరికిశాల, భూపాలపల్లి అర్బన్ పాఠశాల ఘటనపై జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకున్నారని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వసతి గృహాల్లో సౌకర్యాలు, డైట్ కాస్మెటిక్ చార్జీల పర్యవేక్షణకు మండల ప్రత్యేక అధికారులు, పోలీస్ తదితర శాఖల సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరిస్, సత్య శారద, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్, ఐటిడిఎ పీఓ చిత్రామిశ్రా, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎస్సి అభివృద్ధి శాఖ అదనపు డైరెక్టర్ సి శ్రీధర్, ఎస్సి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ హన్మంతు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ పోశం, మంత్రి ఓఎస్డీ విజయ్ కుమార్, పిఆర్వో అమృత్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# 2026 కొంగొత్త ఆశలు

**ఉత్సాహంగా కొత్త సంవత్సరం వేడుకలు**
**సంబరంగా స్వాగతించిన యువత**
**కిటకిటలాడిన మద్యం దుకాణాలు, బేకరీలు**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 31, మేజర్ న్యూస్, కాలగర్భంలో మరో వసంతం కరిగిపోయింది. ఎన్నో జ్ఞాపకాలు... మరెన్నో తీపి గుర్తులు ... కష్టాలు.... సుఖాలు... అనంద క్షణాలు... విషాద సంఘటనలను చరిత్ర లో కలిపిస్తూ 2025 ఏడాది ముగిసిపోయింది. కొత్త ఆశలు .. కొంగొత్త ఆశయాలతో 2026 వ సంవత్సరం ఆరంభమైంది. ఉమ్మడి జిల్లాలో ని ప్రజలు 2025 కు వీడ్కోలు పలికి 2026 నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. అర్థరాత్రి 12 కాగానే హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. నగరంలో కేకులు, కూల్ డ్రింక్స్ కు గిరాకీ ఏర్పడింది. మద్యం షాపులు,




బేకరీల్లో అమ్మకాలు కొనసాగాయి. పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కూపన్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**రవాణదారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**
**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



భూపాలపల్లి, సూర్య ప్రతి నిధి డిసెంబర్ 31 మేజర్ న్యూస్: ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఎంపిడిఓలతో ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక రవాణా అంశంపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూపన్లలో అక్రమ సవరణలు చేసినా, అక్రమ రవాణా జరిగినా ఎంపిడిఓలు కఠినంగా వ్యవహరించాల్సిందేనని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ఇసుక సరఫరా జరగాలని సూచించారు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే వెంటనే చర్యలు తీసుకుని నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతోనే జీవాలు ఆరోగ్యం

### – సర్పంచ్ దూలం మమతా సతీష్ గౌడ్



కొడకండ్ల,డిసెంబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) : నులి పురుగుల నివారణతోనే జీవాలు ఆరోగ్యంగా ఉంటాయని కొడకండ్ల సర్పంచ్ దూలం మమతా సతీష్ గౌడ్ అన్నారు. బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గొర్రెలు మేకల దివార్మింగ్ డే కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తూ మందులను పంపిణీ చేస్తుందని ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను గొర్రెలు మేకల పెంపకం దారులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఏడి మధుసూదన్ రావు, డాక్టర్ నరేష్, ఉప సర్పంచ్ మహ్మద్ షన్ను, వార్డు సభ్యుడు అందే అరుణ్ కుమార్, యాదవ సంఘం అధ్యక్షుడు బుచ్చి రాములు,పశువైద్య సిబ్బంది గొర్రెలు మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ జెడ్పీటిసి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

### - రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



నెల్లికుదురు డిసెంబర్ 31మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలో మాజీ జెడ్పీటిసి జన్మదిన వేడుకలనుబుధవారం ఘనంగా నిర్వహించి, వేడుకలలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకుపండ్లు పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ జెడ్పీటిసి వెంకటేశ్వర్లు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రత్నపురపుయాకయ్య,ఉపసర్పంచ్ వెంకన్న,సీనియర్ నాయకులుగడ్డం అరుణ్ కుమార్, సట్లయాకయ్య,పెరుమాడ్ల జగన్ బాబు,రెండో వార్డు సభ్యులుఆకుల రమాదేవి,ఎనిమిదవ వార్డు ఉపేందర్,9వ వార్డు, మైనారిటీ అధ్యక్షులు అక్బర్ అలీ,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఆకుల కొమురెల్లి,తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్ష నిర్మూలనకు అందరూ కృషి చేయాలి : తహశీల్దార్ రాజేశ్



భీమదేవరపల్లి, డిసెంబర్ 31(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాజేశ్ మాట్లాడుతూ కుల వివక్షత పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై గ్రామస్థులతో చర్చించి పరిష్కార మార్గాలపై సూచనలు చేశారు. అనంతరం స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పిల్లలకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు తదితర అంశాలను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని, ప్రభుత్వ మార్గ దర్శకాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి, ఆర్ఐ శ్రీధర్, ఆశ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు పడే గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి శాపంగా మారుతుంది

### - నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి




చెన్నారావుపేట డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యే, పోలీసులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం మహిళలు, వృద్ధులు పిల్లలను ఎత్తుకొని రాత్రి 12 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు ఎముకలు కొరికే చలిలో గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందని, రైతుల పాపం ఈ ప్రభుత్వానికి తగులుతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన బ్రిడ్జిలు, మహిళా భవనాలు, రోడ్ల పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అడ్డుకుంటోందని ఆరోపించారు. పాకాల వాగు బ్రిడ్జి, తిమ్మరాయనిపహాడ్ బ్రిడ్జి టెండర్లను ఎందుకు పిలవడం లేదని ఎమ్మెల్యే మాధవరెడ్డిని నిలదీశారు. ఇప్పటివరకు పాకాల వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పునాదుల్లోనే ఉందన్నారు. మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ కోసం మంజూరైన రూ. 7.50 కోట్లను ఎందుకు వెనక్కి పంపారని ప్రశ్నించారు. కొత్తగా నిధులు తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటి వరకు సెంటర్ లైటింగ్ ఎందుకు పెట్టలేదు అన్నారు.ఎన్నికల సమయంలో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, తీరా గెలిచాక కేవలం వానకాలం సన్న వడ్లకే పరిమితం చేయడం ప్రజలను వంచించడమేనని అన్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రూ. 28.70 కోట్లు బాకీ ఉన్నారని తెలిపారు.ప్రజలు బీఆర్ఎస్ పైనే నమ్మకంతో ఉన్నారని నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో: మండల పార్టీ అధ్యక్షులు,మండల ఎన్నికల కన్వీనర్, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు, మండల ఉపాధ్యక్షులు,కార్యదర్శులు, సర్పంచ్లు, ఎంపిటిసిలు,మండల నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లు లేని పేదలకు ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### – మండల అధ్యక్షుడు సిద్దన రమేష్



చెన్నారావుపేట డిసెంబర్ 31(మేజర్ న్యూస్ సూర్య): చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తోగరు రజిత రమేష్,తొగరు కల్యాణి రవికుమార్ ల ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన రమేష్, గ్రామ సర్పంచ్ దార రంజిత్ స్థానిక కాంగ్రెస్ నాయకులు హాజరై లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలిపారు.. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి గ్రామంలో కొనసాగుతుందని పేద కుటుంబాలను ఆదుకోవాలనే సంకల్పం కాంగ్రెస్ పార్టీదని వారు అన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపట్టారని ప్రతి గ్రామంలో పేదలు సంతోషంగా ఉన్నారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉపసర్పంచ్ బండి హరీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్,,వార్డు మెంబర్స్ దయ్యాల రాజు,సింగరబోయిన కుమారస్వామి, మురహరి శంకర్,ఊరుగొండ సునీత,వెంకన్న,మాజీ సర్పంచులు సిద్దన మల్లేశం,బండి బాలరాజు,మాజీ ఉపసర్పంచ్ ఊరుగొండ లింగస్వామి ,పోతురాజు నరసయ్య ,మొగులోజు దామోదర్ ,సింగరబోయిన చేరలు,మొగులోజు భిక్షపతి, మంగళగిరి సాంబయ్య,రవి,అశోక్, చంద్రమౌళి,కారోబా తిరుపతి పాల్గొన్నారు..

## రంగయ్యపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

### – కలెక్టర్కు హామీ పత్రం అందజేసిన రంగయ్యపల్లి సర్పంచ్ రజిత మహేందర్



భీమదేవరపల్లి, డిసెంబర్ 31(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని రంగయ్యపల్లి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని సర్పంచ్ మండల రజిత మహేందర్ తెలిపారు. తనకు వచ్చే సర్పంచి గౌరవ వేతనాన్ని పూర్తిగా గ్రామాభివృద్ధి కార్యక్రమాలకే కేటాయిస్తానని పేర్కొంటూ, ప్రముఖ వ్యాపారవేత్త లక్కిరెడ్డి తిరుపతిరెడ్డితో కలిసి బుధవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ను కలిసి హామీ పత్రాన్ని అందజేశారు. రజిత మహేందర్ మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే తన లక్ష్యమన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు పరిశుభ్రత, పచ్చదనం, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారాలు అందించి రంగయ్యపల్లిని జిల్లాలోనే ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ను కోరారు. లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు సహకారం నిరంతరం ఉంటుందని భరోసా ఇచ్చారు. సమిష్టి ప్రయత్నాలతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కలెక్టర్ స్నేహ శబరీష్ స్పందిస్తూ.. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల సమిష్టి కృషి అవసరమని అన్నారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలబోయిన రజిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బుచ్చయ్య, మాజీ ఎంపిటిసి సట్ల రఘుపతి పాల్గొన్నారు.

# మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ,మార్కెట్ వైస్ చైర్మన్

## - గుడి వంశిధర్ రెడ్డి , మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్





లింగాలఘనపూర్ డిసెంబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) : నూతన సంవత్సరం 2026 మన మండల ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు మరియు ప్రభుత్వ అధికారులకు మాజీ జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి , మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్, హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన కాలంలోని చేదు జ్ఞాపకాలను విడిచిపెట్టి, కొత్త ఆశలతో, ఆశయాలతో ఈ నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని కోరారు. పదవిలో ఉన్నా లేకపోయినా, ఈ మండల బిడ్డగా ఎల్లప్పుడూ ప్రజల కష్టసుఖాల్లో తోడుంటాను. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో నా వంతు కృషి నిరంతరం కొనసాగుతుంది” అని స్పష్టం చేశారు. మన మండలం విద్య, వైద్యం మరియు వ్యవసాయ రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రతి రైతు కుటుంబం సుభిక్షంగా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, లక్ష్య సాధన కోసం కృషి చేసి మండల కీర్తిని చాటాలని పిలుపునిచ్చారు. చివరగా, నూతన సంవత్సర వేడుకలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలని గుడి వంశీధర్ రెడ్డి , మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ 2026 సంవత్సరం ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు నింపాలని వారు మనసూర్తిగా కోరుకున్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు
- గ్రామపంచాయతీ ప్రభుత్వ యంత్రాంగం అధికారులతో సమీక్ష
- కామారెడ్డిగూడెం సర్పంచ్ చింత రమేష్ (రవి)



దేవరుప్పుల డిసెంబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కామారెడ్డిగూడెం సర్పంచ్ చింత రమేష్ (రవి) అన్నారు. బుధవారం దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులతో గ్రామపంచాయతీ ప్రభుత్వ యంత్రాంగం అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్పంచ్ రమేష్ (రవి) మాట్లాడుతూ అధికారులు ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనిచేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు అందేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ అభివ ృద్ధిలో అధికారులందరూ సమన్వయంతో పనిచేసి గ్రామాభివ ృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అధికారులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహనతోనే రక్షణ సాధ్యం

## - డిఎస్పి తిరుపతి రావు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 31. మన అప్రమత్తతే సైబర్ నేరాల బారినపడకుండా కాపాడుతుందని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు అన్నారు. సైబర్ నేరాలపై అవగాహనకు సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమాన్ని బయ్యారం కేజీబివి పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' పేరుతో జిల్లా వ్యాప్తంగా ఈ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. ఈ సందరరేగా డిఎస్పి తిరుపతి రావు మాట్లాడుతూ.. పేద, ధనిక తేడా లేకుండా అందరూ సైబర్ నేరాలకు గురవుతున్నారని చెప్పారు. అత్యాశ వల్లే చాలా మంది నష్టపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశవ్యాప్తంగా గతేడాది సైబర్ నేరాలు పెరిగితే..తెలంగాణలో తగ్గాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ రవి కుమార్,ఎస్ఐ తిరుపతి,కేజీబివి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# షకీల్ పార్థివదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



నెల్లికుదురు డిసెంబర్ 31 మేజర్ న్యూస్(సూర్య) మండలకేంద్రానికి చెందినఎండి షకిల్ అనారోగ్యంతో మ ృతి చెందిన సంఘటనమండల కేంద్రంలో చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులుబుధవారం షకీల్ మృతదేహాన్ని సందర్శించి,నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓవరార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు పులి రామచంద్రు,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గొట్టిముక్కుల ఆదిరెడ్డి,వరిపెల్లి వెంకటేష్, నాయకులుయశోద భాస్కర్,బాణాల సంజీవ,పొన్నం రాము, ప్రవీణ్, మహేష్ తదితరులు ఉన్నారు.

# ఊరకుంట చెరువును సందర్శించిన ఇరిగేషన్ డిఇ సాగర్,సర్పంచ్ ప్రవీణ్ నాయక్





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 31. బయ్యారం మండలం గంధంపల్లి, కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో గల ఊరకుంట చెరువును ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,ఇరిగేషన్ డిఇ సాగర్,ఏఇఇ ప ృద్వి సిబ్బందితో కలిసి ఊరకుంట చెరువు పరిసర ప్రాంతం యొక్క సరిహద్దులను పరిశీలించి ఎస్టిమేషన్ వేశారు. త్వరలోనే ప్రజలకు అందుబాటులో వచ్చే విధంగా మిని ట్యాంక్ బ్యాండ్ గా నిర్మాణ పని పూర్తి చేయాలని సర్పంచ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భూక్య శ్రీను,బానోత్ లింగన్న, టీడీపీ మండల అధ్యక్షుడు వడ్లమూడి కోటేశ్వరరావు, ,సంతోష్,గ్రామపంచాయతీ సిబ్బంది సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి,ఎంబీబీఎస్ సీట్లు సాధించిన శ్రీ చైతన్య పూర్వ విద్యార్థులకు సన్మానం





మహబూబాబాద్, మేజర్ న్యూస్ సూర్య డిసెంబర్ 31.శ్రీ చైతన్య స్కూలులో చదివిన పూర్వ విద్యార్థులు వశిష్ట్, సాయి కీర్తన, ప్రణీత లు ఐఐటి,ఎంబీబీఎస్ లో సీట్లు సాధించిన సందరరేగా పాఠశాలలో వారి తల్లిదండ్రులను, విద్యార్థులను ఘనంగా సన్మానించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ షేక్.మదార్ మీడియా కు తెలియజేశారు. పూర్వ విద్యార్థులు వారి విజయాన్ని పాఠశాల విద్యార్థులతో పంచుకున్నారు. ప్రతి మనిషిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని నువ్వు ఏమి కావాలో నీకంటే బాగా నిరయించే వ్యక్తి మరొకరు ఉండరని, ఖమ్మం శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని ఐఐటి ధన్ బాద్ లో సీటు సాధించిన ఉమ్మగాని వశిష్ట్ అన్నారు. సాయి కీర్తన మాట్లాడుతూ తనకు పాఠశాలలో చదువుకున్న సిలబస్ గట్టి పునాది వేసిందని తద్వారా ఎంబిబిఎస్ సీటు విజయవాడ గవర్నమెంట్ కాలేజీలో సాధించాలని తెలిపారు. ప్రణీత మాట్లాడుతూ ఇష్టపడి చదివితే ఎంతటి గమ్యాన్ని సులువుగా చేరుకోవచ్చని అలా చేయడం ద్వారా తను మహబూబాబాద్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు మధు,భోగి వేణు,బిచ్చ లతో పాటు జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ కృషారావు,డీన్ నరేష్,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం,ఏవో సుధాకర్, ఉపాధ్యాయులు మురళి, లక్ష్మీనారాయణ, పృద్వి,షకీరా, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులను, ఉపాధ్యాయ సిబ్బందిని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ మరియు స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

- కొత్త ఏడాది - కొత్త ఆశయాలు అందరికీ సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటూ

- చిట్ల ఉపేందర్ రెడ్డి



లింగాలఘనపూర్ డిసెంబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) : బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి లింగాలఘణపూర్ మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, 2026 నూతన సంవత్సరం మండలం లోని ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలను, ఆయు రారోగ్యాలను నింపాలని ఆకాంక్షించారు.గత పదేళ్లుగా కేసీఆర్ గారి నాయకత్వంలో జరిగిన అభివ ృద్ధిని సూార్తిగా తీసుకుని, రాబోయే రోజుల్లో కూడా ప్రజల పక్షాన ఉండి పోరాడుతామని ఈ సందరరేగా వారు హామీ ఇచ్చారు.మండలాభివ ృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఏ సమస్య వచ్చినా పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు.కొత్త ఏడాదిలో మండలంలోని నిరుపేదలకు, రైతులకు మరియు యువతకు మరిన్ని మెరుగైన అవకాశాలు లభించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీట్ల ఉపేందర్ రెడ్డి కోరుకున్నారు.

## సమగ్ర ఎరువుల యాజమాన్య కార్డుల ద్వారానే ఎరువుల పంపిణీ

- మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 31. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం రైతులకు రైతు కార్డుల ద్వారా యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు,జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు కావలసిన యూరియా ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతుందని రైతులు ఎవరు అధైర్య పడవద్దని పంటలకు కావలసిన సమయంలో కావలసిన ఎరువులు రైతు కార్డుల ద్వారా పంపిణి చేస్తామని తెలిపారు.రైతుల అధైర్య పడకుండా తమ పంట సాగు పనులు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిడిఓ దీపిక,మండల వ్యవసాయ అధికారి కే.రాజు,ఎస్సై తిరుపతి, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ఫయాజ్,నాగరాజు, తేజస్విని,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన ట్రైబల్ వేల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్





బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 31.బయ్యారం మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను అకస్మికంగా ట్రైబల్ వేల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జి.దేసి రాంనాయక్ బుధవారం అకస్మికంగా సందర్శించారు.ఈ సందరరేగా ఇర్సులాపురం పే యూనిట్ పరిధిలోని వివిధ జీపీఎస్ పాఠశాలలను,అలాగే ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.60 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఎస్ఎస్సి విద్యార్థులతో మాట్లాడి, మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు, పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.బి.శోభన్ బాబు,డిప్యూటీ వార్డెన్ కె.లాలయ్య, హీరా సింగ్,శ్రీను వీరు, కాంతారావు,పీడీ.వాలు,తులసీ దాస్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ యాసం సంధ్య రమేష్



నెల్లికుదురు డిసెంబర్ 31 మేజర్ న్యూస్(సూర్య) గ్రామంలోని అభివృద్ధి పనులకు ఎంపీ బలరాంనాయక్ సహకారం అందించినందుకు గ్రామస్తులందరూ కృతజ్ఞతా భావంతో ఉంటామని సర్పంచ్ సంధ్యా రమేష్ అన్నారు.బుధవారంమండలంలోని నైనాల గ్రామంలో ఎంపీ గౌరవ పోరిక బలరాం నాయక్ నిధులతో మంజూరి అయిన 1500000 విలువ గల మూడు సీసీ రోడ్ పనులను గ్రామ సర్పంచ్ యాసం సంధ్య రమేష్, గ్రామ ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామానికి నిధులు మంజురి చేసిన ఎంపీ పోరిక బలరాం నాయక్,మంజూరికి సహకరించిన గ్రామపెద్దలు నాయిని శ్రీపాల్ రెడ్డి, పెరుమండ్ల జగన్ కి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్ లో గ్రామానికి మరిన్ని నిధులు మంజూరి చేయాలనీ ఎంపీకి విజ్ఞప్తి చేసినారు.ఇట్టి సీసీ రోడ్ లు గ్రామంలోని 10,8,7,5,వార్డు లలో మంజురి అయినందుకు ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్, వార్డ్ సభ్యులు ఏర్పుల శ ృతి సరేష్, ఆకుల జ్యోతి మల్లేష్, బొడ్డు విజయ్ కుమార్ లు ఎంపీకి క ృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో గ్రామమాజి ఎంపీటీసీ నంగునూరి ఉత్తరమ్మ, కారోబార్ ఉడుత యాకయ్య, గ్రామస్తులు నిమ్మకాంటి యాదగిరి,పెరుమాండ్ల సోమక్క,సమీనా,చిర్ర విజయకుమార్,పూజారి సత్యం,మాచర్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ నిబద్ధతగల బలమైన సంఘం

- టిపిటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో మండల విద్యాధికారి కాలేరు యాదగిరి

- ఉపాధ్యాయ హక్కుల సాధన కై నిరంతర పోరాటం

- టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్



కేసముద్రం,డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపిటిఎఫ్) కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో టీపిటిఎఫ్ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కేసముద్రం మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందరరేగా ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ టీపిటిఎఫ్ ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తూ, విద్యా వ్యవస్థ బలోపేతం లో కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల అభివ ృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని, అందుకు విద్యాశాఖ ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు.అనంతరం టీపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కై నిరంతరం పోరాటం చేస్తుందని, నాణ్యమైన విద్య అందించడమే ప్రధాన లక్ష్యంగా టి పి టి ఎఫ్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల గౌరవం, భద్రత, సంక్షేమం కోసం టీపిటిఎఫ్ ముందుండి పోరాడు తుందని, అవసరమైతే ఉద్యమాలకూ సిద్ధమని తెలిపారు.ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం సానుకూల నిర?యాలు తీసుకోవాలని ఈ సందరరేగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కేసముద్రం స్టేషన్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు, టీపీటీఫ్ సీనియర్ నాయకులు బందెల రాజు, కల్వాల స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బండారు నరేందర్, తాళ్లపూస పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, ఉప్పరపల్లి కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు దేవ్ సింగ్, బద్రు నాయక్, వెన్నెల,అనిత, ఎంఐఎస్ కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, కంప్యూటర్ ఆపరేటర్ వెన్ను బిక్షపతి పాల్గొన్నారు.

## బండారు బీరమ్మ దశదినకర్మలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



దేవరుప్పుల డిసెంబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని పెద్దమాడుర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు రాములు మాతృమూర్తి బండారు భీరమ్మ ఇటీవల మరణించగా బుధవారం వారి దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేష్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సర్పంచ్ చింత రవి మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్ గ్రామ సర్పంచ్ పానుగంటి గిరి ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్ మండల యూత్ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయక్ సాగర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ ప్రక్రియ పరిశీలన

**- యూరియా పంపిణీలో నిమగ్నమైన యంత్రాంగం.**
**- ప్రత్యేక అధికారులు,పోలీస్,వ్యవసాయ,సహకార, రెవెన్యూ తదితర శాఖల సమన్వయంతో విజయవంతంగా కొనసాగుతున్న ప్రక్రియ.**
**- తొర్రూరు ఆర్డీవో గణేష్**



దంతాల,పల్లి,డిసెంబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య): యూరియా పంపిణీలో జిల్లా యంత్రాంగం మొత్తం నిమగ్నం అయిందని తొర్రూరు ఆర్డీవో గణేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కొనుగోలు కేంద్రంలోని యూరియా సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి కొరత లేకుండా సరఫరాకు యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, ముందుగానే యూరియా సమాచారం సోషల్ మీడియా ద్వారా తెలియపరచి ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుంది.జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో,అనిల్ కుమార్ ల ప్రత్యేక పర్యవేక్షణలో అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా చూస్తున్నారు.యూరియా నిల్వలపై రైతులు ఎటువంటి అపోహలు నమ్మవద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా ఏర్పాటు చేసి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ప్రస్తుత యాసంగి (రబీ) సీజన్ సాగుకు అవసరమైన పూర్తి స్థాయి యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. మండల వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సాఫీగా ఎరువుల పంపిణీ జరిగేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అన్ని సహకార సంఘాలు మరియు ఇతర కేంద్రాలలో సరిపడా యూరియా మరియు ఎరువులు అందుబాటులో ఉంచామని, ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పంపిణీలో పారదర్శకత కోసం ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ ను అందుబాటులోకి తెచ్చిందని, రైతులు,డీలర్లు ప్లే స్టోర్ నుండి దీనిని డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.రైతులకు యాప్ వినియోగంలో సహకరించేందుకు పంపిణీ కేంద్రాల వద్ద వ్యవసాయ, సహకార శాఖల సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రతి కేంద్రంలో యాప్ క్యూ.ఆర్ (క్యూఆర్) కోడ్‌ను ప్రదర్శిస్తారని తెలిపారు.ఈ పరిశీలనలో తహసిల్దార్ సునీల్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి వాహిని,సంబంధిత సిబ్బంది,పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీని పరిశీలించిన ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు



కేసముద్రం,డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు పంపిణీ చేస్తున్న యూరియా సరఫరా కార్యక్రమాన్ని బుధవారం మహబూబాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ అజ్మీర శ్రీనివాసరావు స్వయంగా పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రైతులకు కావలసినంత యూరియా లభిస్తుందని, యూరియా గురించి రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న పాల్గొన్నారు.

## వినతి పత్రం అందజేత



కేసముద్రం,డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం రైల్వే స్టేషన్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని,నూతన అండర్ బ్రిడ్జి ప్రారంభించి పూర్తి చేయాలని, అంతవరకు ఉన్న పాత ఆర్ యు బి ని పునరుద్ధరించాలని,రెండవ ప్లాట్ ఫారం పై టికెట్ బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, రైల్వే పరిసర ప్రాంతాల్లో కోతులు, కుక్కలను నివారించాలని, మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరుతూ బుధవారం సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ మాస్టర్ రతన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, సీనియర్ నాయకులు చాగంటి కిషన్,మోడెం వెంకటేశ్వర్లు,నీరుటి జలంధర్, జల్లే జయరాజ్, అల్పుగొండ సావిత్ర, బండి దుర్గ ప్రసాద్, తులసిమొగ్గ వెంకన్న,చిక్కుడు కవిత, పొన్నాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు మద్దెల కార్తీక్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 31 మేజర్ న్యూస్): కొత్త సంవత్సరం అంటే మనల్ని మరింత మెరుగుపరుచుకోవడానికి లభించిన ఒక గొప్ప అవకాశం నూతన సంవత్సరం మీ జీవితంలో ఓ అందమైన జ్ఞాపకంగా మిగిలిపోవాలని కోరుకుంటూ నూతన సంవత్సరంలో మీరు తలపెట్టిన ప్రతి పని విజయం సాధించాలని కోరుకుంటూ,ఈ సంవత్సరంలో మీకు మంచి జరగాలని జీవితంలో ఎదురయ్యే కష్టాలను తొలగిపోయి అంతా మంచి జరగాలని కోరుకుంటూ నిండు మనసుతో ఈ కొత్త సంవత్సరంలో అందరితో సుఖసంతోషాలను పంచుకొని సరికొత్త ఉత్తేజం సొంతం చేసుకోని ఎన్నో ఆశలను మోసుకొస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముందుగా మీకు మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు మద్దెల కార్తీక్

## గొల్ల కురుములకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత
### తప్పనిసరిగా గొర్రెలకు నట్టల మందులు వేయించాలి



కేసముద్రం,డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): గొల్ల,కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతని స్తుందని పెనుగొండ గ్రామ సర్పంచ్ కంకల లక్ష్మీ కొమురయ్య తెలిపారు. బుధవారం పెనుగొండ గ్రామంలో గొర్రెలకు నట్టల మందులు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కురుమ, గొల్లలు ఆస్తిగా భావించే గొర్రెలను రక్షించాలని ప్రభుత్వం పూనుకుందని అన్నారు. చలి కాలంలో వ్యాధుల బారిన పడకుండా గొర్రెలకు, పశువులకి నట్టల మందులు వేయనున్నట్టు చెప్పారు. గ్రామంలోని ముదిగిరి కుమారస్వామి ఇంటి వద్ద ఉపసర్పంచ్ నాగుల్ మీరా,వార్డు సభ్యులు కాలే శ్రీహరి, ముదిగిరి శ్రీను,చాపల హైమ రమేష్, కౌటం నాగేశ్వరి ఉపేందర్ లతో కలిసి సర్పంచ్ గొర్రెలకు నట్టల మందులు వేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ జూనియర్ వెటర్నరీ అధికారి హేమలత, ఇతర కాంగ్రెస్ నాయకులు కురుమ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడం దురదృష్టకరం

**- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్**
**- నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించిన టిపిటిఎఫ్ మండలశాఖ**



నెల్లికుదురు డిసెంబర్ 31 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ విరమణ పొందిన ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించకపోవడం దురదృష్టకరమని,ప్రభుత్వ విరమణప్రయోజనాలు ప్రభుత్వబిక్ష కాదని ఉపాధ్యాయుల హక్కుఅనిటి పిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలాస్టిరమేష్ అన్నారు. బుధవారం మండలంలోని ఆలేరులోటిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో యాకయ్య అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దాదాపు35 ఏళ్లుగాప్రభుత్వానికి సేవ చేసిన ఉద్యోగఉపాధ్యాయులు పదవి విరమణ పొందినవారికి చెల్లించవలసిన బకాయిలు చెల్లించకపోవడంతో అనారోగ్యంతో ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. పదవివిరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యా యులకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలనిఅన్నారు. ఇప్ప టికైనా బకాయిలను చెల్లించ కపోతే ఉద్యోగులందరూ సంఘటితమైఒక ప్రత్యేక ప్రణాళిక సృష్టించుకుని ప్రభుత్వంపై ప్రజాస్వామిక ఉద్యమం చేపడుతా మని అన్నారు.ఈ కార్య క్రమంలోజిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్,జిల్లా కౌన్సిలర్ గోవర్ధన్,ప్రధాన కార్యదర్శి ప్రభాకర్,మండల కమిటీ సభ్యులు మధుసూదన్, సలీం, నవీన్, హరీష్, బిక్షపతి, రాజు, పద్మావతి, శ్రీనివాస్, నరసయ్య పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం



నల్లబెల్లి, డిసెంబర్ 31,మేజర్ న్యూస్ సూర్య, నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం నల్లబెల్లి తహసిల్దార్ యం. కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఎస్సీ కాలనీ లో నెలకొన్న సమస్యలపైన, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమం లో నందిగామ సర్పంచ్ పాలకుర్తి విజయ్ కుమార్, ఎంఈఓ అనురాధ, ఎంఏఓ రజిత , డాక్టర్ ఆచార్య, సుధాకర్ ఏపీఎం, భూక్యా భాస్కర్, విజిలెన్స్ మానేటరీ కమిటీ సభ్యులు, గడ్డం సుభద్ర, మానవ హక్కుల ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షురాలు, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది , గ్రామ వార్డు సభ్యులు, నందిగామ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు



భీమదేవరపల్లి, డిసెంబర్ 31(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించినట్లు ఆలయ ఈవో కిషన్‌రావు తెలిపారు. ఐదు నెలల 15 రోజుల కాలానికి సంబంధించిన హుండీ ఆదాయం లెక్కింపులో నోట్లు రూ. 8,04,270, నాణెములు రూ. 64,472 కలిపి మొత్తం రూ. 8,68,742 వచ్చినట్లు వెల్లడించారు. ఈ మొత్తాన్ని యూనియన్ బ్యాంకులో జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ హనుమకొండ డివిజన్ పరిశీలకులు అనిల్, గ్రామ సర్పంచ్ సిద్ధమల్ల రమా రమేష్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి యాదగిరి, వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు, శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ వృద్ధులకు అండగా నిలుద్దాం సర్పంచ్ పిలుపు

- సఖి సెంటర్ ద్వారా చట్టపరమైన సాయం
- వృద్ధుల రక్షణ మన అందరి బాధ్యత,సఖి సెంటర్ ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన సదస్సు
- కన్నవారిని కంటికి రెప్పలా కాపాడుకుందాం సర్పంచ్ బర్ల గణేష్






లింగాలఘణపురం డిసెంబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రం చీటూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బర్ల గణేష్ అధ్యక్షతన, 'సఖి' వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో "వృద్ధులపై జరుగుతున్న అగత్యాలు - చట్టపరమైన రక్షణ" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ లీగల్ అడ్వైజర్ రాధిక ముఖ్య అతిథిగా హాజరై వృద్ధుల హక్కుల గురించి వివరించారు. లీగల్ అడ్వైజర్ మాట్లాడుతూ : వృద్ధులను వేధించడం లేదా వారిని రోడ్డున పడేయడం చట్టరీత్యా నేరమని లీగల్ అడ్వైజర్ పేర్కొన్నారు. "తల్లిదండ్రులు మరియు వ ృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-2007" ప్రకారం పిల్లలు తమ తల్లిదండ్రులను తప్పనిసరిగా చూసుకోవాలని, అలా చేయని పక్షంలో చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆస్తి తీసుకుని తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, ఆ ఆస్తి రిజిస్ట్రేషన్‌ను కూడా రద్దు చేసే అధికారం చట్టానికి ఉందని వివరించారు. సర్పంచ్ బర్ల గణేష్ మాట్లాడుతూ : గ్రామంలో ఏ వ ృద్ధుడూ ఒంటరివాడు కాకూడదని, వ ృద్ధుల పట్ల గౌరవంగా మెలగడం మన సంస్కృతి అని సర్పంచ్ అన్నారు. ఎవరైనా వ ృద్ధులు వేధింపులకు గురవుతుంటే వెంటనే గ్రామ పంచాయతీ ద ృష్టికి లేదా సఖి సెంటర్ ద ృష్టికి తీసుకురావాలని కోరారు. వేధింపులకు గురయ్యే మహిళలు మరియు వృద్ధులకు సఖి సెంటర్ ద్వారా ఉచిత న్యాయ సాయం, కౌన్సెలింగ్ మరియు తాత్కాలిక వసతి కల్పిస్తామని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే 181 (9347186918) హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలబోయిన ఎల్లయ్య, అంగన్వాడీ టీచర్ పాషా బేగం, గ్రామ వార్డు సభ్యులు, సఖి సెంటర్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు గ్రామ పెద్దలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజయ్య సార్ మరణం ఉపాధ్యాయ ఉద్యమాలకు తీరని లోటు

- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావ రవి



డోర్నకల్ డిసెంబర్ 31:మేజర్ న్యూస్ (సూర్య) : టీఎస్ యూటీఎఫ్ సీనియర్ నాయకులు,రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజయ్య మరణం ఉపాధ్యాయ ఉద్యమాలకు తీరనిలోటని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి చావ రవి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారుదరాజయ్య మరణవార్త తెలుసుకున్న ఆయన డోర్నకల్ మండలంలోని వారి స్వగ ృహం అమ్మపాలెంలో వారికి నివాళులు అర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘ నిర్మాణానికి రాజయ్య చేసిన క ృషిని గుర్తు చేసుకున్నారు తన సర్వీసు కాలంలోనే కాకుండా,రిటైర్మెంట్ తర్వాత కూడా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించారని కొనియాడారు. డోర్నకల్ మండలంలో యూటీఎఫ్ జెండాను పటిష్టం చేయడంలోనూ,యువ ఉపాధ్యాయులను ఉద్యమ బాటలో నడిపించడంలోనూ ఆయన ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. ఆయన మరణం కేవలం ఉపాధ్యాయ రంగానికే కాకుండా, ప్రజాస్వామ్య ఉద్యమాలకు కూడా పెద్ద నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. రాజయ్య గారి మరణం పట్ల స్థానిక ఉపాధ్యాయ లోకం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆయన కుటుంబ సభ్యులకు చావ రవి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ క ృషి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన స్థానిక ఉపాధ్యాయ లోకం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆయన కుటుంబ సభ్యులకు చావ రవి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీజెటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరభద్రరావు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నర్సింగ రావు,జిల్లా కార్యదర్శి వివేక్,సోమనబోయిన. శ్రీనివాస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం.డి అబ్దుల్ అజీజ్, శివప్రసాద్, శంకర్ రాములు,లక్ష్మిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# జాతర ఏర్పాట్లపై అధికారులతో పరకాల ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

- అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



ఆత్మకూరు డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య):బుధవారం ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణం నందు జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జాతర విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



జాతరలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు ఏర్పాటు చేయడం, దేవాలయ జాతర ప్రాంగణము, వాహనాలు పార్కింగ్ స్థలములలో లైటింగ్ ఏర్పాటు మరియు అమ్మవార్ల గద్దెల చుట్టూ లైటింగ్ డెకరేషన్ ఏర్పాటు చేయటం,నిరంతర విధ్యుత్ సరఫరా ఏర్పాటు ,తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు,108 వాహనం అదుబాటులో ఉంచుట,24 ఐ7 వైద్యులు అందుబాటులో ఉండాలని, శానిటేషన్, జాతరకు వచ్చే అన్ని లింకు రోడ్ల మరమ్మతు,తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె .నారాయణ, జాతర ఈవో అద్దంకి నాగేశ్వరరావు, ఏసిపి సతీష్ బాబు ,మండల తహసిల్దారు ఎన్. జగన్ మోహన్ రెడ్డి ,మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి ఎం, శ్రీనివాస్ రెడ్డి, మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె .స్పందన ,ఆత్మకూరు సిఐ ఆర్ .సంతోష్ ,ఎలక్ట్రిసిటీ పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, ఎక్సైజ్ అధికారుల తోపాటు ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, సర్పంచులు అక్కంపేట ముద్దం సాంబయ్య, అగ్ర ంపహాడ్ గంగుల మహేందర్, చౌళ్ళపెల్లి మోరే రాజేశ్వరరావు, నాగయ్య పల్లి గుండాల క్రాంతి, ఉప సర్పంచులు మాదాసి మానస ఏలియా ,మాజీ సర్పంచులు కంచ రవికుమార్ ,కూనమల్ల రవీందర్, వివిధ గ్రామాల వార్డు సభ్యులు మరియు జాతర కమిటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పిఎసిఎస్ డైరెక్టర్లు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్దం కృషంరాజు సమ్మక్క సారలమ్మ గద్దెల పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## చీటకోడూర్ గ్రామ గొర్రెలు మేకల నట్టల నివారణ

### - సర్పంచ్ కూకట్ల యాదగిరి



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 31 మేజర్ న్యూస్) జనగా పట్టణంలో చిటకోడూరు గ్రామంలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు మరియు మేకల నట్టల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న చీటకోడూర్ గ్రామ సర్పంచ్ కూకట్ల యాదగిరి ఉపసర్పంచ్ మారగొని చంద్రకళ వంగపల్లి కుమార్ ఎల్లబోయిన అయిలయ్య మారబోయిన రాజు మారబోయిన నర్సయ్య దాసరి పరుశ రాములు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ



కేసముద్రం,డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం ఇంటికన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 54 మంది విద్యార్థిని విద్యార్థులకు నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వంగర లక్ష్మణ్ బాల్య మిత్రుడు సాఫ్ట్వేర్ ఇంజనీర్ జుత్తి కిరణ్ ప్రసాద్ సొంతంగా రూ.25 వేల విలువగల స్పోర్ట్స్ యూనిఫామ్ బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యా యురాలు ఠాకూర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..కిరణ్ ప్రసాద్ ముందుకు వచ్చి గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలకు వారి సొంత ఖర్చులతో స్పోర్ట్స్ యూనిఫామ్ ఇవ్వడం చాలా సంతోష దాయకం అన్నారు. ఈ విధంగా కిరణ్ ప్రసాద్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఎంఈఓ కాలేరు యాదగిరి ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచ్ భూక్య మంగ్త్య నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఇటువంటి విద్యావంతులు ముందుకు వచ్చి గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్ వితరణ చేయడం చాలా మంచి పరిణామం అని కొనియాడారు.ఈ సందర్భంగా వంగర లక్ష్మణ్ ఆంగ్ల ఉపాధ్యాయులు మాట్లాడుతూ తన బాల్యమిత్రుడు ప్రతినెల తనకు వచ్చే జీత భత్యాల నుండి కొంత డబ్బులు ఈ గ్రామీణ ప్రాంతాలలో చదివే నిరుపేద విద్యార్థులకు వెచ్చించడం తనకు కూడా మంచి ప్రేరణ ఇచ్చినదని,కేవలం ఇంటికన్నె పాఠశాల కాకుండా ఇంకా అనేక ప్రాంతాలలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బ ృందం, విద్యార్థిని విద్యార్థులు జుత్తి కిరణ్ ప్రసాద్ కు క ృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాకయ్య, సుజాత, సతీష్ కుమార్ ,గోపాల్, శ్రీనివాస్,రాజ్ కుమార్, అశోక్ పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు జీపివో అంబటి శ్రీధర్ గౌడ్ కు ఆహ్వానం



దేవరుప్పుల డిసెంబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య):ప్రపంచ తెలుగు కవుల సంఘం అధ్యక్షులు పొట్లూరి హరికృష ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7, 8 వ తేదీలలో విజయవాడలో నిర్వహించే ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు దేవరుప్పుల జీపివో గా విధులు నిర్వహిస్తున్న అంబటి శ్రీధర్ గౌడ్ కు ఆహ్వానం అందినదని బుధవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. గతంలో శ్రీధర్ షార్ట్ ఫిలిమ్స్ ఓటిటి మూవీ తీసి రాష్ట్రస్థాయిలో అవార్డు అందుకున్నారు. రాబోయే కాలంలో కడవెండి పౌరుషాన్ని పోరాట యోధుడు నల్ల నరసింహులు జీవిత చరిత్రను సినిమా రూపంలో తీసుకురావడానికి క ృషి చేస్తానని అన్నారు. దీనికిగాను జిల్లాలోని ముఖ్య నాయకులు సహకరించాలని కోరారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పొనుగోడు గ్రామ సర్పంచ్ మమత భాస్కర్



గూడూరు డిసెంబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య ): గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన సంగెం మల్లమ్మ గ్రామంలో ఉన్న శివాంజనేయస్వామి,దుర్గమ్మ తల్లి,పోచమ్మ తల్లి,బొడ్రాయి దగ్గర గత కొన్ని సంవత్సరాలుగా శుభ్రం చేస్తూ ఎలాంటి వేతనం లేకుండా వెట్టి చాకిరి చేస్తున్న సంగెం మల్లమ్మ కు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బానోతు మమత భాస్కర్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన వెంటనే గ్రామ సర్పంచ్ కు వచ్చే జీతం నుండి సంగెం మల్లమ్మ కు నెలకు 2000/- (రెండు వేల రూపాయలు) వేతనం వచ్చే నెల నుండి ఇవ్వడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ బానోత్ మమతభాస్కర్ ఉప సర్పంచ్ బొల్లికొండ సరిత మధు తెలిపారు. సర్పంచి 2000 వేల రూపాయలతో పాటు పొనుగోడు గ్రామానికి చెందిన గ్రామ పూజారి మోత్కూరి శ్రీను శాస్త్రి సంగెం మల్లమ్మ కునెలకు 500 రూపాయలు ఇస్తానని చెప్పగా మొత్తం రూపాయలు 2500 సంగెం మల్లమ్మ కు ప్రతినెల 2500 రూపాయలు ఇచ్చేట్టు ఖరారు చేశారు.

## నూతన రేషన్ షాప్ ఏర్పాటుకు వినతి



ఇనుగుర్తి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామ ప్రజలు గత కొంత కాలంగా రేషన్ సరుకుల కోసం 1 కిలోమీటర్ కు పైగా దూరంలో ఉన్న ఇనుగుర్తిలో గల చౌక ధరల దుకాణంకు వెళ్లవలసి ఉండడంతో ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, రోజువారీ కూలీలు, వికలాంగులు మరియు ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలు ఎండ, వర్షం, రవాణా సమస్యలతో రేషన్ సరుకులు పొందడంలో వారికి తీవ్ర ఇబ్బందిగా మారింది.ఈ ప్రజా సమస్యను గమనించిన అఖిల భారత ఆదివాసి కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ భూక్య శోభన్‌బాబు అయ్యగారిపల్లి గ్రామానికి ప్రత్యేకంగా నూతన రేషన్ షాప్ ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి మరియు కమిషనర్ అదేవిధంగా అదనపు డైరెక్టర్ లను ప్రత్యేకంగా కలిసి వారికి వినతి పత్రాన్ని అందజేశారు.వినతిపై స్పందించిన ఉన్నతాధికారులు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ నుండి పూర్తి స్థాయి నివేదికను తెప్పించుకొని, అన్ని అర్హతలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం త్వరలోనే అయ్యగారిపల్లి గ్రామానికి నూతన రేషన్ షాప్ ను మంజూరు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందని భూక్య శోభన్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు.ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలు తమ సమస్యలను ప్రత్యక్షంగా తెలియజేయగా ప్రజల మాటను బాధ్యతగా స్వీకరించిన భూక్య శోభన్‌బాబు సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా క ృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రజల ప్రాథమిక అవసరాలు సులభంగా సమీపంలోనే అందుబాటులోకి రావాలన్నదే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.అయ్యగారిపల్లి గ్రామంలో నూతన రేషన్ షాప్ ఏర్పాటు అయితే గ్రామ ప్రజలకు నిత్యావసర సరుకులు సకాలంలో సమీపంలోనే లభించనున్నాయి.దీంతో వ ృద్ధులు, మహిళలు మరియు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న అనవసర కష్టాలు తీరిపోతాయని గ్రామస్తులు అనుకుంటున్నారు. ఇందుకు క ృషి చేస్తున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మరియు తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 31 మేజర్ న్యూస్): జనగామ రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీలో నూతన సంవత్సరం 2026 నాటి క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ డీసీఓ కోదండరాం హాజరయ్యారు.రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ పర్సనల్ ఇన్‌చార్జ్ బి. దివ్య పర్యవేక్షణలో, సీఈఓ (ఫేక్) వట్టేపు వరలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. డీసీఓ కోదండరాం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి, ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీసీఓ మాట్లాడుతూ, సంస్థ మంచి ఆదాయంతో మరింత అభివ ృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గతంలో జరిగిన విషయాల నుంచి మంచి అంశాలను గ్రహించి, వాటిని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుంటూ, సభ్యులు మరియు ఉద్యోగులకు మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలి

### - యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి డిమాండ్



డోర్నకల్ డిసెంబర్ 31:మేజర్ న్యూస్ (సూర్య) : ఉపాధ్యాయులు పదవీవిరమణ చేసిన వెంటనే వారికి అందాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్లను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్టీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి చావ.రవి డిమాండ్ చేశారు.సోమవారం బొడ్రాయి తండా ఎంపియూపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు పంజాల.శ్రీనివాస్ పదవీ విరమణ సన్మానసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలోఉపాధ్యాయులకు రావాల్సిన కొత్త పీఆర్సీ ప్రక్రియను వేగవంతం చేసి,వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతన సవరణ జరగాల్సిన అవసరం ఉందన్నారు.ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని,ఆర్థికపరమైన అంశాల్లో ప్రభుత్వం చూపుతున్న జాప్యం ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.సీపీఎస్ రద్దు,ఓపీఎస్ పునరుద్ధరణ ఉపాధ్యాయుల భవిష్యత్తుకు భరోసానిచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,శాపంగా మారిన సీపీఎస్ ను రద్దు చేయాలని స్పష్టం చేశారు.టెట్ సర్వీస్ టీచర్లకు మినహాయింపు ఇవ్వాలన్నారు.పదవీ విరమణ పొందనటువంటి ఉపాధ్యాయులకు రావాల్సిన గ్రాట్యుటీ, కమ్యుటేషన్ వంటి ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం అన్యాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, యుటిఎఫ్ నాయకులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా పంజాల శ్రీనివాస్,పద్మ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపూర?.ఏఏపసి చైర్మెన్ వసంత ఎంఈఓ లక్ష్మ ,చిలుకొడు,ముల్కలపల్లి కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు మోర వీరభద్రం,స్వామి,యూటీఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి యాకుబ్ బిసిటియు రాష్ట్ర అధ్యక్షులు సుంకర.శ్రీనివాస్,పిఆర్టియు జిల్లా కార్యదర్శి శ్రీధర్,జిల్లా కార్యదర్శి వివేక్ టిఎస్ యుటిఎఫ్ డోర్నకల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్,శివప్రసాద్,టిపిటిఎఫ్ అధ్యక్షులు సాయిబాబు,ఎస్సీఎస్టీ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ సీతరాములు తదితరులు పాల్గొన్నారు